మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నాగారం, మార్చి 17: మండల పరిధి లోని ఫణిగిరి గ్రామా నికి చెందిన కల్లెట్లపల్లి రాములు, పస్తాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వడ్లకొండ నర్సయ్య గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ సోమవారం వారిని పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, పొదిల రమేశ్, దోమల బాలమల్లు, కేశగాని అంజయ్య, ఈరేటి అంజి, ఈదుల కిరణ్, నాతి మహేశ్, అనిల్, కన్నెబోయిన మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ నివాళి

సక్కుబాయమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ రూరల్, మార్చి 17: మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు యరగాని రాధాకృష్ణ మాతృమూర్తి సక్కుబాయమ్మ (80) సోమవారం మృతిచెందగా.. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, కుక్కడపు ఖాజా, ఎస్‌కే.రఫీ, ఆత్కూరి శేషు, డీలర్ నాగయ్య, యరగాని శ్రీను, కందరబోయిన రామకృష్ణ, కాకుమాను కోటిరెడ్డి, పోయిన పంగు భిక్షం పాల్గొన్నారు.

దళిత పక్షపాతి జగదీశ్‌రెడ్డి : బీఆర్ఎస్ ఎస్సీ లీగల్ సెల్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎస్సీ లీగల్ సెల్ న్యాయవాదులు

సూర్యాపేట టౌన్, మార్చి 17: దళిత పక్షపాతి అయిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దళిత స్పీకర్‌ను అవమానించారంటూ సస్పెండ్ చేయడం ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని బీఆర్ఎస్ ఎస్సీ లీగల్ సెల్ న్యాయవాదులు తలమల్ల హసేన్, డపుకు మల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యాయవాది మల్లయ్య నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితులకు ఏదైనా సమస్య వస్తే వారి పక్షాన నిలబడే మొదటి వ్యక్తి జగదీశ్‌రెడ్డి అన్నారు. ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రిగా హాస్టళ్లలో విద్యార్థులు పడుతున్న బాధలను చూడలేక మెనూ మార్చారని గుర్తు చేశారు. అలాగే విద్యుత్‌శాఖ మంత్రిగా విద్యుత్ టెండర్లలో ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించిన ఘనత జగదీశ్‌రెడ్డిదే అన్నారు. ప్రజలు, రైతుల సమస్యలపై ప్రశ్నిస్తున్నందున ఆయన అసెంబ్లీలో ఉంటే ఆటలు సాగవని ప్రభుత్వమే కావాలని పన్నాగం పన్ని సస్పెండ్ చేసిందని విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎస్సీ లీగల్ సెల్ న్యాయవాదులు చిప్పలపల్లి చిరంజీవి, జిలకర చంద్రమౌళి, ఉట్కూరి సైదులు, మీసాల శ్రీనివాస్, డపుకు వంశీ, కోట అంజిబాబు పాల్గొన్నారు.

'జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌తో ప్రజాస్వామ్యం ఖూనీ'

సమావేశంలో మాట్లాడుతున్న దుర్గం ప్రభాకర్

సూర్యాపేట టౌన్, మార్చి 17: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ బీఆర్ఎస్ నాయకుడు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. సోమవారం శాంతినగర్ బెతెస్థ చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీల అమలుపై జగదీశ్‌రెడ్డి ప్రశ్నించినందుకు దళిత స్పీకర్‌ను అవమానించారని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం కుట్రపూరిత చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ పాస్టర్లకు నెలకు రూ.10 వేలు ఇస్తామని అబద్ధపు మాటలతో ఓట్లు దండుకొని నేడు కులగణనలో క్రైస్తవుల ఊసే లేకుండా చేసిందన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఈ బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లు క్రైస్తవ సంక్షేమానికి కేటాయించాలని, వెంటనే హైదరాబాద్‌లో క్రైస్తవ భవనం పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాస్టర్లు సీహెచ్.శ్యాంప్రసాద్, ఉమ్మడి జిల్లా క్రైస్తవ నాయకులు చింత మనిషే, బిషప్ ముల్లంగి జాకబ్‌రాజు, సీహెచ్.కిరణ్‌కుమార్, పి.సామేల్, యల్క ప్రభాకర్, బోడ లూకా, పి.వి.బోయాజ్, యాకోబు, రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలను పరిష్కరించాలి'

ముని్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తున్న సీపీఎం నాయకులు

సూర్యాపేట టౌన్, మార్చి 17: ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సీపీఎం నిర్వహించిన సర్వేలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, పట్టణంలోని శివారు ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ దీక్షకు ఎమ్మార్పీఎస్ నాయకులు యాతాకుల రాజయ్య, ఎర్ర వీరస్వామి సంఘీభావం ప్రకటించగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, మేకనబోయిన శేఖర్, మద్దెల జ్యోతి, వీరబోయిన రవి, సీపీఎం వన్, టూ, త్రీ టౌన్ కార్యదర్శులు వి.సాయికుమార్, పిండిగ నాగమణి, చెట్లంకి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినది
బొడ్డున రమేష్, S/o. రోశయ్య, గణేష్‌నగర్, నల్లగొండ, నా యొక్క ఓపెన్ హౌస్ ప్లాట్ డాక్యుమెంట్, No.2669/2005, అలెఖ్య జీరాక్స్ సెంటర్, DVK రోడ్ ప్రాంతంలో పోయినది దొరికినవారు సంప్ర|| సెల్:8341365075.

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో మరో న్యూయార్క్‌లాంటి 4వ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు & ఇండ్లు అమ్మబడును. శ్రీశైలం హైవేకి మహర్దశ... ఆలస్యం చేయకండి... నేడు తక్కువ ధరలో కొనండి – రేపు కోటీశ్వరులు కండి. మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్ రూ. 6,000/–కే గజం. సంప్ర: 8008091512.
NT-330660

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలి

- భూగర్భ జలాలు తగ్గుతున్నందున ఆరుతడిపై దృష్టి సారించాలి
- విద్యార్థులకు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి
- మఖానా పంట వల్ల ఉపయోగాలను రైతులకు తెలియజేయాలి
- అధికారులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, మార్చి 17 : భూగర్భ జలాలు తగ్గడంతో వచ్చే సీజన్‌లో వరి పంటకు సాగు నీరు సరిపోయే అవకాశం లేనందున రైతులు ఆరు తడి పంటలు, ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని, ఆ దిశగా వారిని అవగాహన పర్చాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి అనంతరం ఆమె ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వచ్చే వానకాలం సీజన్‌కు ముందే ఏ రైతు ఏ పంట వేస్తున్నారో తెలుసుకొని పూర్తిగా వరి వైపు వెళ్లకుండా ఇతర పంటలు కూడా వేసుకోవాలని ప్రత్యేక అధికారులతో కలిసి వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జూన్–12 లోపు విద్యార్థులకు యూనిఫామ్స్ సిద్ధం చేయాలని విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. స్పందించిన డీఆర్డీడీఓ శేఖర్‌రెడ్డి జిల్లాలో 1,180 పాఠశాలల్లో 70,253 మంది విద్యార్థులకు విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టేందుకు 1,180ఎస్‌హెచ్‌జీలను ఎంపిక చేసి ఒక్కో ఎస్‌హెచ్‌జీలో 70 యూనిఫామ్స్ కుట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బీహార్ రాష్ట్రంలో మఖానా పంటలను ఎక్కువగా పండిస్తున్నారని, ఇందులో కాల్షియం ఉంటున్నందున దీనిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో ఈ పంటకు విలువ ఉందన్న ఆమె త్వరలో నల్లగొండ, కట్టంగూర్, తిప్పర్తి, కొండమల్లేపల్లి, చందంపేట మండలాల్లో ఈ పంటపై అవగాహన ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, డీఆర్‌ఓ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

అత్యున్నత స్థానం సాధనే లక్ష్యంగా పెట్టుకోవాలి : కలెక్టర్

సమాజంలో అత్యున్నత స్థానాన్ని సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ ఈ నెల 21వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు సోమవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. అలాగే స్మార్ట్ వర్క్, హార్డ్ వర్క్ చేస్తూ 10జీపీఏ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

జిల్లాలో పలువురికి హాస్టల్ వెల్ఫేర్ వార్డెన్ ఉద్యోగం

శంకర్‌రెడ్డి

నరసింహ

హరీశ్

కవిత

కట్టంగూర్, మార్చి 17 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సోమవారం వెల్లడించిన ఫలితాల్లో మండలంలోని పామనుగుండ్ల గ్రామానికి చెందిన గుజ్జుల శంకర్‌రెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. 300 మార్కులను గానూ 198.48 మార్కులు సాధించి ఉద్యోగం పొందాడు.

పెద్దవూర : మండలంలోని నాయనవాని కుంట గ్రామానికి చెందిన కొట్టె నరసింహ యాదాద్రి జోన్‌లో 5వ ర్యాంక్ సాధించి హాస్టల్ వెల్ఫేర్‌లో కొలువు సాధించాడు.

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన పొనుగోటి హరీశ్ 300 మార్కులకు 199.16మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 121వ ర్యాంక్, జోన్ స్థాయిలో 37వ ర్యాంక్ సాధించి వార్డెన్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అదేవిధంగా మండలంలోని సత్యంపాడు గ్రామానికి చెందిన మెగావత్ కవిత కూడా హాస్టల్ వార్డెన్ కొలువు సాధించారు.

ఇంటర్మీడియట్ పరీక్షలో ఒకరు డీబార్

రామగిరి, మార్చి 17: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న విద్యార్థిని అధికారులు డీబార్ చేశారు. నల్లగొండ జిల్లా నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని సోమవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారుల బృందం తనిఖీ చేసింది. ఆ సమయంలో ఒక విద్యార్థి కాపీయింగ్ చేస్తుండగా పట్టుకుని డీబార్ చేసినట్లు డీఐఈవో దస్రూనాయక్ తెలిపారు. పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 15,316 మంది విద్యార్థులకుగాను 675మంది గైర్హాజరైనట్లు చెప్పారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : డీఈఓ

రామగిరి, మార్చి 17: పదో తరగతి విద్యార్థులకు ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఈఓ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పటిష్టంగా నిర్వహణ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 18,666 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా 105పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల జాబితాను విద్యార్థులు, తల్లిదండ్రుల కోరిక మేరకు విడుదల చేసినట్లు తెలిపారు.

18 ఏండ్లు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి

- రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

చండూరు,మార్చి 17 : 18 ఏండ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం గుర్తింపు పొందిన వివిధ పార్టీ నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు నమోదు నిరంతరం ప్రక్రియ అన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. అనంతరం వారికి మండలంలో పోలింగ్ కేంద్రాలు, బూతులు సంఖ్య తెలియజేశారు. తాసీల్దార్ దశరథ, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, వివిధ పార్టీల నాయకులు కొరిమి ఓంకారం, ముదిగొండ అంజనేయులు, ఎండి షరీఫ్, బొడ్డు వెంకటేశ్వర్లు, ధనంజయ పాల్గొన్నారు.

ఏజీపీగా చిన్నవీరయ్య

ఉన్నం చిన్నవీరయ్య

నిడమనూరు, మార్చి 17 : మండల కేంద్రంలోని నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ)గా ఉన్నం చిన్నవీరయ్యను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొంత కాలంగా నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జి ఏజీపీగా విధులు నిర్వర్తిస్తున్న వీరయ్యను ప్రభుత్వం ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియమించడంతో సోమవారం బాధ్యతలు చేపట్టారు.

అనుమతి లేని ప్లాట్లను తొలగించాలని అదనపు కలెక్టర్‌కు వినతి

ఏసీ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందిస్తున్న నర్సింగ్‌భట్ల గ్రామస్తులు

నల్లగొండ రూరల్, మార్చి 17 : నర్సింగ్‌భట్ల గ్రామ పరిధిలో వ్యవసాయ భూములకు అనుకొని ఉన్న గ్రామకంఠం భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా చేసిన ప్లాట్లను తొలగించాలని కోరుతూ సోమవారం నర్సింగ్‌భట్ల గ్రామస్తులు అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భూమిని రెవెన్యూ అధికారులు గతంలో పరిశీలించి గ్రామ కంఠంగా గుర్తించినట్లు తెలిపారు. ప్లాట్లు చేసి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో చామకూరి తిరుమలేశ్, మాదగోని సత్తయ్య, పుట్ట చంద్రయ్య, చామకూరి మహేశ్, నకిరేకంటి లింగస్వామి, గుండెబోయిన సైదులు, చామకూరి బాలరాజు, ఎడ్ల నాగరాజు, ఎడ్ల రవి, లింగస్వామి, బొమ్మగోని సైదులు పాల్గొన్నారు.

నేడు రేషన్ డీలర్లతో సమావేశం

చందంపేట, మార్చి 17 : మండల రేషన్ డీలర్లతో స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో నేడు సమావేశం నిర్వహించనున్నట్లు తాసీల్దార్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని రేషన్ డీలర్లు విధిగా హాజరు కావాలని కోరారు.

విజయవిహార్ పార్కులో అగ్ని ప్రమాదం

పార్కులో మంటలు ఆర్పుతున్న సిబ్బంది

నందికొండ, మార్చి 17 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని విజయ విహార్ ఆవరణలో ఉన్న పార్కులో సోమవా రం అగ్ని ప్రమా దం చోటు చేసుకున్నది. సిబ్బంది పార్కులో ఉన్న చెత్త తగులబెట్టగా అది రగులుతూ ఎండుగడ్డికి అంటుకొని విజయవిహార్ ప్రారంభంలో ఉన్న పార్కు అంతా వ్యాపించింది. సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపు చేశారు. జనరేటర్ వరకు మంటలు వ్యాపించకుండా సిబ్బంది ఆర్పేశారు. లేకుంటే జనరేటర్ కాలిపోయేది.

ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

నల్లగొండ, మార్చి 17 : జిల్లాలో వేల ఎకరాల్లో ఎండిన పంటలకు ఎకరాకు రూ.30వేల చొప్పున పరిహారం ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందించారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కట్టంగూర్ తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

నల్లగొండ రూరల్ : తాసీలార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్ల ధర్నా

కట్టంగూర్, మార్చి 17 : సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను రూ.18వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.

చిట్యాల : సీఐటీయు జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని ఆశవర్కర్లు స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

చండూరు : ఆశ వర్కర్లకు ప్రభుత్వం రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆశ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తాసీల్దార్ దశరథకు వినతి పత్రం అందించారు.

నల్లగొండ రూరల్ : అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు ప్రకటించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఆధ్వర్యంలో నల్లగొండ తాసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు.

వేములపల్లి : సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేశ్ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డీటీకి వినతిపత్రం అందించారు.

దామరచర్ల : ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఆశ వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో తాసీల్దార్, పీహెచ్‌సీ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ మేరకు తాసీల్దార్ జవహర్ లాల్, మండల వైద్యాధికారి నాగేశ్వర్‌రావుకు వినతి పత్రం ఇచ్చారు.

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు

ప్రజావాణిలో అర్జీలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట, మార్చి 17: ప్రజావాణిలో వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించి మాట్లాడారు. ప్రతిదీ పరిశీలించి, ప్రజలకు కచ్చితమైన సమాధానం చెప్పి పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే అధికారులు తమ శాఖ పరిధిలోని దరఖాస్తుల స్థితి ఏంటో తెలుపుతూ అబ్‌స్ట్రాక్ట్ తీసుకొని రావాలని ఆదేశించారు. కలెక్టరేట్ సిబ్బంది ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా తప్పకుండా ప్రతి రోజు ఉదయం 10.30 గంటల లోపు, సాయంత్రం 5 తర్వాత హాజరు నమోదు చేసుకోవాలన్నారు. ఆర్థిక సంవత్సరం చివరిలో ఉన్నందున అధికారులు తమ శాఖకు సంబంధించిన కార్యాలయాల మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలకు ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించాలని, అదేవిధంగా వివిధ శాఖల కార్యాలయాలకు సంబంధించి బడ్జెట్ వివరాలను ట్రెజరీలో మార్చి 19 లోపు సమర్పించాలని సూచించారు. మార్చి 21 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున స్క్వాడ్‌గా పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల అధికారులకు విధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ వి.వి.అప్పారావు, డీఎంహెచ్‌ఓ కోటాచలం, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి, డీటీడీఓ శంకర్, సీపీఓ కిషన్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట ఆర్టీసీ డిపో డీఎం బాధ్యతల స్వీకరణ

డీఎం లక్ష్మీనారాయణకు స్వాగతం పలుకుతున్న ఉద్యోగులు

సూర్యాపేట అర్బన్ మార్చి 17: సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌గా జి.లక్ష్మీనారాయణ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు పనిచేసిన డీఎం సురేందర్ సాధారణ బదిలీల్లో భాగంగా ముషీరాబాద్–2 డిపోకు వెళ్లడంతో ఆయన స్థానంలో లక్ష్మీనారాయణ వచ్చారు. ఈ సందర్భంగా డిపో ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. డిపో అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. కార్యక్రమంలో సైదులు నాయక్, రమశ్రీ, ధనమ్మ, వీరాచారి, భిక్షమమ్మ, సుంకరి శ్రీనివాస్, సుధాకర్‌గౌడ్, లచ్చయ్య, ఎంసీ సైదులు, ఏకాంబరం పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ రవీందర్ నాయక్

నేరేడుచర్ల, మార్చి 17: విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని చిల్లేపల్లి బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నియంత్రణపై పోలీసుల కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. జ్యోతిబా పూలే కళాశాల ప్రిన్సిపాల్ అనుకరణ, కళా బృందం ఇన్‌చార్జి యల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలి :ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్

కోదాడ రూరల్, మార్చి 17: వాహనదారులు రోడ్డు నిబంధలను పాటించి ప్రమాదాల నివారణకు పాటుపడాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డులో వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

పాలకవీడు, మార్చి 17: మండలంలోని జాన్‌పహాడ్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు యల్లాపురం గ్రామానికి చెందిన తీగల పున్నారెడ్డి, మౌనిక దంపతులు సోమవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. హెచ్‌ఎం కొండా లింగయ్య, బీఆర్ఎస్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలంలోని జలాల్‌పురం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు నాన్న సేవా సమితి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు అందజేశారు. సేవా సమితి వ్యవస్థాపకుడు సైదులు, హెచ్‌ఎం అశోక్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: సూర్యాపేటలోని సుధాకర్ పీవీసీ కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొట్టిపర్తి హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. హెచ్‌ఎం శ్రావణ్‌కుమార్, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు నరాల తిరుమలరెడ్డి, పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్ పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఎంపీహెచ్‌ఈఓ చంద్రశేఖర్‌రాజు 11 ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు.

దుస్తుల పంపిణీ

నేరేడుచర్ల: మండలంలోని దాచారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మిర్యాలగూడకు చెందిన సుప్రియ డ్రెస్సెస్ షాప్ వారు వితరణ చేసిన దుస్తులను నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. హెచ్‌ఎం వీణ రాణి, ఉపాధ్యాయులు పుల్లయ్య, సత్యనారాయణ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వనాథం, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

గరిడేపల్లి: వీడ్కోలు వేడుకలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

చిలుకూరు: బేతవోలు పాఠశాలలో తల్లిదండ్రులకు పాదసేవ చేస్తున్న విద్యార్థులు

నేరేడుచర్ల, మార్చి 17: మండలంలోని దిర్శించర్ల జడ్పీహెచ్‌ఎస్ పదో తరగతి విద్యార్థులకు సోమవారం వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈఓ, పాఠశాల హెచ్‌ఎం పి.సత్యనారాయణ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఎంఈఓ చత్రునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలోని బేతవోలు హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదసేవ నిర్వహించారు. హెచ్‌ఎం గురవయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి'

ఎండిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

మోతె, మార్చి 17: ఎండిన వరి పంటలకు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని మేకలపాటి తండా గ్రామంలో ఎండిన పంటలను ఏఐకేఎంఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరానికి రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో లకుపతి, మల్సూర్, భీమ్లా, లాలు పాల్గొన్నారు.

'పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి'

అనంతగిరి, మార్చి 17: పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్త వహించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలో పశు వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అనంతగిరి పశు వైద్యాధికారి డాక్టర్ హుస్సేన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చింతకుంట్ల సూర్యం, వీరబాబు, మల్లు వెంకటరెడ్డి, శ్రీనివాస్, రేపాల శ్రీను, మార్కెట్ సెక్రటరీ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.